RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 24 జులై 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 324 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## డీఆర్‌డీఓ మరో ఘనత

- 'కుశ' క్షిపణి ప్రయోగం విజయవంతం
- విజయవంతంగా 'కుశ' క్షిపణి తొలి ప్రయోగం
- ఒడిశా తీరంలో పరీక్ష నిర్వహించిన డీఆర్‌డీఓ
- సుదూర గగనతల లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం
- రక్షణ రంగంలో ఇదొక మైలురాయి అన్న రాజ్‌నాథ్ సింగ్
- విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని వెల్లడి



## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

- ప్రధాని మోదీ హామీ.. గంటల్లోనే కార్యాచరణ..
- ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు
- కొత్త యాంటీ-చీటింగ్ చట్టం కింద పేపర్ లీకేజీ కేసుల విచారణ
- దోషులుగా తేలితే 5 ఏళ్ల జైలు, రూ.10 లక్షల వరకు జరిమానా
- తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం
- యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టేది లేదన్న మోదీ






### ప్రపంచ అనిశ్చితుల మధ్యా భారత్ బలంగా ముందుకు సాగుతోంది

- వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటన్న ఆర్‌బీఐ
- జూన్ వరకు ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగినట్లు వెల్లడి



### సిలిండర్‌పై రూ.700కుపైగా సబ్సిడీ!

- పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుపై క్లారిటీ ఇవ్వని కేంద్రం
- అంతర్జాతీయ ధరలు పెరిగినా రూ.942కే గృహ ఎల్పీజీ సిలిండర్
- 14.2 కిలోల సిలిండర్‌పై జూన్‌లో రూ.700కు పైగా పరోక్ష సబ్సిడీ

## సర్ పేరుతో కేంద్రంలోని
# బీజేపీ కుట్ర



- గ్రామాల్లో దళితులు, గిరిజనుల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నం
- ఓటు పోతే సంక్షేమ పథకాలకు కూడా ఇబ్బందులు
- ఎస్ఐఆర్‌కు ఆద్యుడు కేసీఆరే.. మీడియాతో సీఎం చిట్‌చాట్
- జన్వాడ ఫామ్‌హౌస్ ఏ రాజుది?
- ఏ రాజుకు గ్లోబరీనా సంస్థతో సంబంధం?
- నీట్ పేపర్ లీకేజీకి స్ఫూర్తి 'కో ఎంప్ట్'గా పేరు మార్చుకున్న నాటి గ్లోబరీనా సంస్థ

హైదరాబాద్

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-సర్) పేరుతో కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌ను లక్ష్యంగా చేసుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'సర్' పేరుకే ప్రక్షాళన అని, కాంగ్రెస్ ఓట్ల తొలగింపే టార్గెట్ అని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా దళితులు, గిరిజనుల ఓట్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు కోల్పోతే సంక్షేమ పథకాల లబ్ధి పొందడంలో కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ కమిషనర్ సోమేశ్‌కుమార్ నగరంలో - మిగతా3లో



## రైతులు వరి సాగుపై పునరాలోచించాలి

- తెలంగాణలో ఎల్-నినోపై మంత్రి కీలక ప్రకటన
- వచ్చే నెలల్లోనూ ఎల్-నినో ప్రభావం కొనసాగుతుంది..
- 23 జిల్లాల్లో లోటు వర్షపాతం.. బోరుబావుల కింద కూడా వరి సాగు చేయవద్దు
- విత్తనాలు, రుణాలు, డ్రిప్ పరికరాలు ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశం
- ఎల్-నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

## హిట్లర్ పుట్టిన ఇల్లు ఇకపై పోలీస్ స్టేషన్

- నియో-నాజీలకు యాత్రాస్థలంగా మారకుండా నిరోధించడమే లక్ష్యం
- 20 మిలియన్ యూరోల భారీ వ్యయంతో భవనం పునరుద్ధరణ
- ప్రభుత్వ నిర్ణయంపై మిశ్రమ స్పందనలు, హక్కుల సంఘాల విమర్శలు
- చరిత్రను మరుగునపరిచే ప్రయత్నమంటూ పలువురి ఆరోపణ



## బీజేపీ పతనానికి
# నాంది



- గ్లోబ్ ఏరినా సంస్థ కేటీఆర్ బినామీ సంస్థ
- సీఎం రేవంత్‌రెడ్డికి లీగల్ నోటీసు పంపిన కేటీఆర్
- క్షమాపణ చెప్పాలని లేదంటే రుజువు చేయాలని డిమాండ్?
- రేవంత్‌రెడ్డికి పరువు నష్టం కేసు లీగల్ నోటీసు పంపిన కేటీఆర్
- ఆధారాలు లేకుండా మాట్లాడారని సీఎంపై పరువునష్టం పిటిషన్

హైదరాబాద్

గ్లోబరీనా తన బినామీ సంస్థ అంటూ వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లీగల్ నోటీసులు పంపినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. రేవంత్ రెడ్డి సమాధానం ఇవ్వకపోతే న్యాయపరంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. గ్లోబరీనా సంస్థపై తనపై సీబీఐ, సీఐడీ, ఎఫ్?బీఐతో విచారణ చేయిస్తే తాను సంపూర్ణంగా సహకరిస్తానని సంస్థ తనదేనని నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. లేదంటే సీఎంకు తనకు లైడిటెక్టర్ కూడా సిద్ధమేనన్నారు. ఒకవేళ సంస్థ తనదే అయితే మరి రేవంత్ సర్కారు గ్లోబరీనాతో ఎందుకు ఒప్పందం చేసుకుందో చెప్పాలని డిమాండ్ చేశారు. - మిగతా3లో



### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తగ్గేదేలే..

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌పై వెనక్కి తగ్గేది లేదన్న సీజేపీ
- తదుపరి చర్చలు నిరసన స్థలమైన జంతర్ మంతర్‌లోనే జరగాలని డిమాండ్
- కేంద్ర మంత్రి నడ్డాతో జరిగిన చర్చలు సమయం వృథా చేశాయని ఆరోపణ
- సోనమ్ వాంగ్‌చుక్ తన దీక్షను విరమించాలని సీజేపీ విజ్ఞప్తి
- ప్రధాన్ అసమర్థత వల్లే పేపర్ లీకులు జరుగుతున్నాయని విమర్శలు

# అంబాసిడర్ కార్‌లా మారొద్దు



- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు
- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లోకి సింగరేణి అడుగుపెట్టాలి
- బొగ్గు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు
- ఓబీ, బొగ్గు కలవకుండా కఠిన పర్యవేక్షణ చేపట్టాలి
- ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి కూడా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ఖమ్మం

మార్పులకు అనుగుణంగా అప్‌డేట్ కాని అంబాసిడర్ కారు కనుమరుగయ్యిందని సింగరేణి అలా కాకూడదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి జేవీఆర్ ఓసీ-2 గనుల పరిశీలన సందర్భంగా బొగ్గు నాణ్యతపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లోకి సింగరేణి అడుగుపెట్టాలని సూచించారు. బొగ్గు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఓబీ, బొగ్గు కలవకుండా కఠిన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి కూడా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ అన్వేషణతో పాటు ఖనిజ బ్లాకుల వేలాల్లో పోటీ పడాలని సూచించారు. ప్రైవేట్ సంస్థలు, దిగుమతి బొగ్గు పోటీని ఎదుర్కోవాలంటే తక్కువ వ్యయంతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త కోల్ బ్లాకుల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

మహాన్ న్యూస్

# నందిగామ దస్తావేజు లేఖర్లు నిర్వహిస్తున్న సమ్మె కు సంఘీభావం తెలిపిన జుఇ మీూా డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు ...







జీవో మీా నెంబర్ 396 ను రద్దు చేయాలి... దస్తావేజు లేఖర్ల జీవనోపాధికి ముప్పు లేకుండా చూడాలి : జుఇ మీూా డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు ...దనందిగామ పట్టణంలోని మెయిన్ బజార్ లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్ల వృత్తి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న సమ్మె (పెన్ డౌన్) కు మాజీ శాసన సభ్యులు సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు సంఘీభావం తెలిపారు ... కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు - పోర్టులను పీపీపీ విధానంలో ప్రైవేటు పరం చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లే రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కూడా పీపీపీ విధానం అమలు చేసేందుకు కుట్రలు చేస్తుంది : జుఇ మీూా డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు ... రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 లక్షల కుటుంబాలు గత 100 సంవత్సరాల నుండి దస్తావేజు లేఖర్లుగా జీవనోపాధి పొందుతూ... రిజిస్ట్రార్ ార్యాలయాల్లో భూముల క్రయ,విక్రయదారులకు సేవలందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు సహకరిస్తున్నారు ... కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 396 తో వీరి కుటుంబాలన్నీ... రోడ్డున పడే ప్రమాదం ఉంది... రిజిస్ట్రేషన్ శాఖను నమ్ముకొని డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు జీవనోపాధి పొందుతున్నారు... ఇప్పుడు వారి జీవితాలకు భరోసా లేకుండా పోయింది ... వీరంతా ఇప్పుడు నిరసనగా పెన్ డౌన్ చేయటంతో రాష్ట్రవ్యాప్తంగా... రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి... ప్రభుత్వ ఆదాయం పడిపోతుంది - వీరి సేవలు అమూల్యమైనవి... గత పది రోజులుగా వీరి సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా పడిపోయింది ... ప్రభుత్వం జీవోను రద్దు చేయకపోతే... వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతాం... శాసనమండలిలో కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం... దస్తావేజు లేఖర్లకు వారి సహాయకులకు అండగా నిలుస్తాం : జుఇ మీూా డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు ...ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు దస్తావేజు లేఖర్లు, స్టాంపు వెండర్లు, తదితరులు పాల్గొన్నారు ...

## తానూరు లో ఆశడమాస ఉత్సవాలు ప్రారంభం

**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్, శ్రీనివాస్, ముథోల్ నియోజకవర్గం, జులై 23**



నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరు శ్రీ విట్టళేశ్వర ఆలయంలో రేపటి నుండి ఆషాడమాసం ఉత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఆలయ అర్చకులు సచిన్ పాటకు గారు మాట్లాడుతూ శుక్రవారం - గరుడవాహనం, శనివారం - హనుమాన్ వాహనం, ఆదివారం - గుర్రం వాహనం, సోమవారం - ఏనుగు వాహనం, మంగ ళవారం - రథ మహోత్సవ కార్యక్రమం,బుధవారం -పల్లకి, దహండి, శేజార్జీ కార్యక్రమం కలదు.30-07-2026 గురువారం నుండి కాకడహారతి ప్రారంభం అవుతుంది. ఈ కాకడ హారతి కార్తీకపౌర్ణమి వరకు ఉంటుందని ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ విట్టల రుక్మాయ్ యొక్క ఆశీస్సులు పొందాలని శ్రీ సచిన్ పాటకు (పండితులు ) చెప్పడం జరిగింది. తానూరు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఆశా డమాసం కార్యక్రమాలు విజయవంతం చేయాలనీ శ్రీ విట్టళేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు దొంతులవార్ పోశెట్టి గారు తెలిపారు.

## నందిగామ శివారు అనాసాగరం గ్రామం లో తాటి మాధవి గారి భౌతిక కాయానికి నివాళులర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గారు.



నందిగామ శివారు అనాసారం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తాటి మాధవి గారి అకాల మరణానికి చింతిస్తూ ఆమె భౌతిక కాయానికి మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## 18 లక్షల రూపాయల వ్యయంతో నూతన సిసి రోడ్లు శంకుస్థాపన( 291 డివిజన్ లో) చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్.



**మహాను న్యూస్ జులై 23 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని 291 షాపూర్ నగర్ డివి జను లో సుమారు 18 లక్షల వ్యయంతో చేపట్టనున్న షాపూర్ మార్కెట్ నుంచి పోస్ట్ ఆఫీస్ రోడ్డు వరకు నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా శ్రీశైలం గాడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు గారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు అవసరమైన నిధులను కేటాయిస్తున్నారని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రహదారులు. డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు షాపు నగర్ ప్రాంత సౌకర్యము అందుబాటులోకి వస్తుందని స్థానికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, , చౌడ శ్రీనివాస్, కోన రాఘవేందర్ గౌడ్, సంపత్ గౌడ్ బిల్లా షాం శంకర్ రెడ్డి మల్లారెడ్డి మరియు హెచ్ఎంటి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ నగర్ స్థానికులకు ఇబ్బందికరంగా మారిన రాళ్లతో కూడిన మట్టి దిబ్బలు ( వాటర్ డిపార్ట్మెంట్ ఘనకార్యం).

**మహాన్ న్యూస్ జులై 23 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం పరిధిలోని లెనిన్ నగర్ బస్తి( చైతన్య స్కూల్ బార్డర్ శివాజీ విగ్రహం పరిధిన) వాటర్ వర్క్స్ వారు రోడ్లను తవ్వి తమ పనులను ముగించుకొని అక్కడే మట్టి దిబ్బలను వదిలేసారు. సుమారు ఈ కార్యక్రమం ముగిసిపోయి రెండు నెలలు కావచ్చు చున్నది లెనిన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎన్నోసార్లు ప్రమాణికంగా వాటర్ డిపార్ట్మెంట్ కు తెలియజేసిన పట్టించుకోవడం లేదు దీనిపై స్థానికులు ఆగ్రహము వ్యక్తం చేయుచున్నారు కనీసం జిహెచ్ఎంసి వారు లేదా ప్రజాప్రతినిధులు గాని ఈ సమస్యకు మార్గం చూపిస్తారని పేపర్ ప్రకటనకు వెల్ఫేర్ అసోసియేషన్ వారు విడుదల చేయడం జరిగినది.

## దుబ్బాక నియోజకవర్గ ఉద్యమకారుల వివరాలు ఖఖ కమిటీకి అందజేత

**దుబ్బాక, మహన్ న్యూస్, ,జులై 23:**



తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రభుత్వం నియమించిన కేకే కమిటీకి దుబ్బాక నియోజకవర్గ ఉద్యమకారుల వివరాలు అందజేశారు. 2009-2014 మధ్య ఉద్యమంలో పాల్గొని కేసులు ఎదుర్కొన్న సుమారు 280 మందికి సంబంధించిన ఎఫ్ఐఆర్లను ఈరోజు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు పోలిట్ బ్యూరో చైర్మన్ ర్యకము శ్రీరాములు రవికాంత్, వైస్ చైర్మన్, మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ గారికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు.

**మహాను న్యూస్ జులై 23 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.**



గౌరవ మాజీ మంత్రివర్యులు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు వరంగల్ కార్యక్రమానికి వెళుతున్న సందర్భంగా మార్గమధ్యలో ఘట్కేసరి అవుటర్ రింగ్ రోడ్డు టోలు గేటు వద్ద మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ముందస్తుగా కేటీఆర్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కి ధన్యవాదాలు తెలియజేసిన మల్లేష్ యాదవ్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం జులై 23** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తూ మండల నాయకులను మరియు ప్రతి కార్యకర్తతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తూ.. యొక్క బాధ్యత అప్పజెప్పినందుకు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. పైన ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య సీనియర్ నాయకులు కూన యాదయ్య కర్ణాకర్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి పాండు నాయక్ ఉప్పుగడ్డ తండా సర్పంచి రాజు నాయక్ ప్రవీణ్ సర్పంచ్ గంగారం తండా సర్పంచ్ దేవేందర్ నాయక్ రామచంద్ర కూడా సర్పంచ్ ఉప సర్పంచ్ భాస్కర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు శివగంగా ఆలయ టెంపుల్ చైర్మన్ అల్లే కుమార్ మంత్రి బాలరాజ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు బొల్లు కుమార్ నడికుడ శివ దుబ్బచెర్ల సుధాకర్ తదితరులు యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ ప్రగాఢ కోటయ్య గారి జయంతి ఉత్సవాలలో అందరూ పాల్గొనాలని కోరుకుంటూ మీ కర్నాటి మనోహర్

స్వర్గీయ ప్రగాఢ కోటయ్య గారి జయంతి సందర్భంగా తేదీ, 26,7,2026, రోజున ఇక రాష్ట్ర పండుగగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేతన్నల పక్షపాతి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి ప్రదాత విశ్వ నగర విజేత ముందుచూపు ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు గారికి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అలాగే యువ నాయకులు యువ మంత్రివర్యులు యువ గళం నాయకులు నారా లోకేష్ గారికి మరియు చేనేత జౌళి శాఖ మాత్యులు శ్రీమతి సవిత మేడం గారికి మరియు ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గానికి అభినందనలు శు భాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పెద్దలు స్వర్గీయ మా పద్మశాలి ముద్దుబిడ్డ చేనేత బిడ్డ నేత బిడ్డ వారు ఎన్నో ఉద్యమాలు చేసి మా చేనేతను బ్రతికించి చేయూతనిచ్చిన ప్రగాఢ కోటయ్య గారికి యావత్తు భారతదేశంలో ఉన్నటువంటి నేత కార్మికులు చేనేత కార్మికులు పద్మశాలి జాతి బిడ్డలు నేత బిడ్డలు చేనేత బిడ్డలు అందరు ప్రగాఢ కోటయ్య గారిని స్మరించుకోవాలని కోరుకుంటూ మరియు వారు వారితో పాటు స్వర్గీయ తెలంగాణ జాతిపితగా పిలవబడు స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ గారు వారు కూడా మా పద్మశాలి సమాజం కోసం మా నేత సమాజం కోసం మా చేనేత సమాజం కోసం వారి యొక్క చివరి ప్రాణం వరకు వారి యొక్క చివరి శ్వాస వరకు నా జాతిని నా నేతను నా చేనేతను బ్రతికించిన ముద్దుబిడ్డ అలాగే తెలంగాణ కోసం తెగించి కొట్లాడి, 21,4,2001, రోజున టిఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకున్న స్థలము జలదృశ్యంలో బాపూజీ గారి యొక్క ఆధ్వర్యంలో ఆ యొక్క టిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించబడింది అని చెప్పడానికి నేనే నిదర్శనం మరియు కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానమంత్రి వర్యులు ఇందిరాగాంధీని ఎదిరించి కొట్లాడిన నా బీసీ బిడ్డ నా పద్మశాలి బిడ్డ వారు తమ యొక్క మూడు పదవులు అనగా కుటీర పరిశ్రమ ఎక్సైజ్ శాఖ మరియు డిప్యూటీ స్పీకర్ కు ఒకే ఒక్క కలం పోటుతో ఆ కళము ఆ యొక్క దస్తూరి ఆ యొక్క పెన్ను పేరు మిస్సాక్ పెన్ను అని తెలుపుతూ ఆ యొక్క మిస్సాక్ పెన్నుతో మూడు పదవులను తృణప్రాయంగా వదులుకొని రాజీనామా చేసి తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన మా పద్మశాలి ముద్దుబిడ్డ కొండ అంటేనే మా తెలంగాణకు అండ అనే నినాదంతో మా బాపూజీ గారు తెలంగాణ కోసం తెగించి కొట్లాడి ఆయన యొక్క వయసును కూడా లెక్కచేయకుండా వారి యొక్క వయసు 97 సంవత్సరములు ఆ 97 సంవత్సరములలో ఎముకలు కొరికే చలిలో జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కోసం నిరాహార దీక్ష చేసిన మా పద్మశాలి ముద్దుబిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ అని చెప్పడానికి సంతోషిస్తున్నాను వీరిద్దరు పద్మశాలి సమాజం కోసం నేత సమాజం కోసం చేనేత సమాజం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ గారు మరియు వారితో పాటు ప్రగాఢ కోటయ్య గారు వారి యొక్క కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నా జాతి కోసం నా పద్మశాలి సమాజం కోసం నా నేత సమాజం కోసం చేనేత సమాజం కోసం వారు చేసిన కృషిని మనము




వెలకట్టలేనిది వారిద్దరూ ఏ లోకంలో ఉన్న వారి యొక్క ఆత్మ శాంతించాలని వారికి పాదాభివందనాలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగ బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు మీ కర్నాటి

# పరికి పండ్ల నరహరి ఐఏఎస్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వివిధ హోదాలు నిర్వహిస్తున్న సందర్భంగా అభినందనలు కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** మా పద్మశాలి ముద్దుబిడ్డ ఐఏఎస్ పరికిపండ్ల నరహరి గారు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వీరు మధ్యప్రదేశ్లో లక్షలాదిమంది ఆడపిల్లల జీవితాల్లో వెలుగులు నింపారు వారు లాడ్లీ లక్ష్మీ యోజన పథకం ద్వారా లక్షలాది మంది ఆడపిల్లల జీవితాలలో దీపావళి వెలుగును నింపుతూ వారి యొక్క దీవెనలు పొందుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక మంచి స్కీమును తెచ్చిన మా పద్మశాలి ముద్దుబిడ్డ కు అభినందనలు శు భాకాంక్షలు తెలియపరుస్తూ కర్నాటి మనోహర్ పరికిపన్న నరహరి గారు తెలంగాణ రాష్ట్రంలో మా పద్మశాలి జాతిలో మా నేత జాతిలో మా చేనేత జాతిలో పుట్టిన బిడ్డ వీరు, 1 మార్చ్ 1975 ప్రస్తుత వయసు 51 సంవత్సరములు బసంత్ నగర్ పెద్దపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో జన్మించినాడు చదువు మెకానికల్ ఇంజనీరింగ్ అండ్ ఎంఏ ఎకనామిక్స్ కళాశాల ఉస్మానియా యూనివర్సిటీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల అండ్ బోజ్ యూనివర్సిటీ మధ్యప్రదేశ్ వృత్తి మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ మధ్యప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామి ఎస్ బి గీతా నరహరి తల్లిదండ్రులు పరికిపండ్ల సత్యనారాయణ తండ్రి సరోజన తల్లి వీరి యొక్క వృత్తి జీవితం విద్యాభ్యాసం జననం పరికిపండ్ల నరహరి 1998 లో అడ్వాన్స్ రీసెర్చ్ విభాగంలో సైంటిస్టుగా పనిచేస్తూ సివిల్ కు ప్రిపేర్ అయ్యి 1999లో సివిల్ పరీక్షలు మొదటిసారి రాశాడు మొదటిసారి ప్రయత్నంలో నిరాశ ఎదురైన ఉద్యోగం చేస్తూనే ఆయన సివిల్స్ కు ప్రిపేర్ అయ్యి 2001లో రెండవ ప్రయత్నంలో జాతీయస్థాయిలో 78వ ర్యాంకు సాధించి మధ్యప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారిగా ఎంపికయ్యాడు ముస్సోరీలో శిక్షణ పూర్తిచేసుకుని 2002 మేలు మధ్యప్రదేశ్లోని చిందువారాలు అసిస్టెంట్ కలెక్టర్గా తొలి పోస్టింగ్ పొందాడు నిర్వహించిన విధులు అసిస్టెంట్ కలెక్టర్ చిందువార 2002 అసిస్టెంట్ కలెక్టర్ అండ్ సిటీ మెజిస్ట్రేట్ గ్వాలియర్ 2003 సబ్ డివిజనల్ ఆఫీసర్ రెవెన్యూ ఇండోర్ 2004 ఇండోర్ మున్సిపల్ కమిషనర్ 2005 మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి 2006 చిన్ ద్వారా జిల్లా పరిషత్ సీఈవో 2007 సియోని జిల్లా కలెక్టర్ 2007 ఆగస్టు 9 సింగర్ హోలీ జిల్లా కలెక్టర్ 2009 గ్వాలియర్ జిల్లా కలెక్టర్ 2011 ఇండోర్ జిల్లా కలెక్టర్ 2015 ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సమాచార పౌర సంబంధాల కమిషనర్ ఐసిడిఎస్ కమిషనర్ మఖంలాల్ చతుర్వేది నేషనల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ 8 జనవరి 2019 ఫిబ్రవరి 25, ఏప్రిల్ , 19 ఏప్రిల్ 20 20 మే 21 వివిధ హోదాల నిర్వహించిన నా పద్మశాలి ముద్దుబిడ్డ వీరి స్వగ్రామం వరంగల్ జిల్లా హసన్పర్తి మండలం చింతగట్టు ఆయన ఆయన కుటుంబం 1966లో అక్కడి నుండి ఈ పెద్దపల్లి జిల్లా అప్పటి కరీంనగర్ జిల్లా బసంత్ నగర్ కు వలస వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు ఆయన బసంత్ నగర్ లో, 1 మార్చ్ 1975 లో సత్యనారాయణ సరోజనమ్మ దంపతుల మూడో సంతానంగా జన్మించినాడు ఆయన తండ్రి బసంత్ నగర్ లో టైలర్ గా అనగా దర్జీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ పిల్లలను ఐదుగురు కుమారులు ఒక కుమార్తె కష్టపడి చదివించాడు నరహరి ప్రాథమిక విద్యాభ్యాసం బసంత్ నగర్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా నిమ్మకూరులోని ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తిచేసి హైదరాబాద్ తిరిగి వచ్చి వాసవి కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ గా పూర్తి చేశాడు మరియు చాలా కష్టపడి చదివిన మా పద్మశాలి ముద్దుబిడ్డ మరియు వారిని కన్న తల్లిదండ్రులకు పరికిపండ్ల సత్యనారాయణ గారికి మరియు సరోజనమ్మ గారికి పాదాభివందనాలు తెలియజేస్తూ ఇంత మంచి బిడ్డకు జన్మనిచ్చిన మీ రుణాన్ని నా పద్మశాలి సమాజం కానీ నా నేత సమాజం గానీ నా చేనేత సమాజంగాని తీర్చుకోలేని రుణబంధం అని తెలియపరుస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు పరికిపండ్ల నరహరి గారు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అట్టడుగు వర్గాల ఆశ కిరణం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అధికారి వై అందరి మన్ననలు పొందిన ఐఏఎస్ ఆఫీసర్ గా మరియు మా పద్మశాలి ముద్దుబిడ్డగా మా నేత బిడ్డగా మా చేనేత బిడ్డగా మేమందరం కూడా హర్షిస్తూ ఉన్నాము ఎందుకనగా మీరు మా తెలంగాణ రాష్ట్రంలో ఒక నీరు పేద కుటుంబంలో పుట్టి పెరిగి మీరు ప్రభుత్వ కళాశాలలో చదువుకొని ఒక ఐఏఎస్ ఆఫీసర్ గా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అట్టడుగు వర్గాలకు ఇండ్లు లేని నిరుపేదలకు పక్కా ఇండ్లు నిర్మించి మరియు ముఖ్యంగా మీ యొక్క ప్రభుత్వంలో మీ యొక్క సొంత ఆలోచనతో పుట్టినటువంటి లక్ష్మి యువజన పథకం ద్వారా మధ్యప్రదేశ్లో లక్షలాదిమంది ఆడపిల్లల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపుతూ వారందరినీ




సంతోషపరుస్తూ వారి యొక్క తల్లిదండ్రుల దీవెనలు పొందిన మీరు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అక్కడి పేద ప్రజానీకానికి బీద ప్రజానీకానికి మరియు అట్టడుగు వర్గాలకు నిరుపేదలకు నీడలేని వారికి గూడు లేని వారికి గూడు కట్టించి పక్క గృహాలు నిర్మించి వారి యొక్క కళ్ళల్లో దీపావళి వెలుగులు నింపాలని కోరుకుంటూ అలాగే మా పద్మశాలి జాతిలో పుట్టినందుకు మా నేత జాతిలో పుట్టినందుకు మా చేనేత జాతిలో పుట్టినందుకు ప్రతి ఒక్కరికి మీరు చేయూతనిస్తూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనే మీరు గౌరవ ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ గారి యొక్క ఆశీర్వాదాలు పొందుతూ అలాగే కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా గారి యొక్క అండదండలతో మీరు మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని భారత దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా తీర్చి దిద్దిన నా జాతి బిడ్డకు నా నేత బిడ్డకు నా చేనేత బిడ్డకు చేతులు జోడించి నమస్సుమాంజలి తెలియజేస్తూ నిన్ను అభిమానించే ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగ బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు కర్నాటి

# బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు జాతీయవాది సంఘసంస్కర్త బాలగంగాధర్ తిలక్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఈరోజు బాలగంగాధర్ తిలక్ బలవంతు గంగాధర్ తిలక్ జననము 23 జులై 1856 రోజున జన్మించినాడు మరణం, 1 ఆగస్టు 1920 రోజున మరణం భారత జాతీయ ఉద్యమొప్పి తాగా పేర్కొంటారు అతను జాతి ఉద్యమాన్ని కొత్త పంటలు తొక్కించాడు దేశవ్యాప్తంగా సామాన్య ప్రజల్ని ఆ ఉద్యమంలో పాల్గొనేటట్టు చేయడంలో అతను చెప్పుకో తగిన పాత్ర పోషించాడు అందుకే ఆయనను భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడు ఫాదర్ ఆఫ్ ద ఇండియా ఇంట్రెస్ట్ గా భావిస్తారు ఈయన లోకమాన్య అనే బిరుదు భారతీయుడు ఆర్గనైజేషన్ భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమం బాల్యం బాలగంగాధర్ తిలక్ 23 జులై 1856 తేదీన మహారాష్ట్రలోని రత్నగిరిలో జన్మించాడు అతను తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ ఒక సంస్కృతక పండితుడు ఉపాధ్యాయుడు తన బాల్యంలో తిలక్ చాలా చురుకైన విద్యార్థి ప్రత్యేకించి గణిత శాస్త్రంలో అతను విశేష ప్రతిభ కనబరిచేవాడు చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగిన సహించని గుణమాయునది నిజాయితీతో బాటు ముక్కుసూటితనం ఆయన సహజగును కళాశాలలోకి వెళ్లి ఆధునిక విద్య అభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయన ఒకడు తిలక్కు పదేళ్ల వయసు ఉన్నప్పుడు అతని తండ్రికి రత్నగిరి నుంచి పూణేకు బదిలీ అయింది ఇది తిలక్ జీవితంలో పెను మార్పు తీసుకువచ్చింది అతను అక్కడ ఆంగ్లో వీర్నాక్యులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్య అభ్యసించాడు అయితే పూణేకు వచ్చిన కొంతకాలానికి అతను తన తల్లిని పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయాడు మెట్రిక్యులేషన్ చదువుతున్నప్పుడే ఆయనకు సత్యభామ అనే పదేళ్ల అమ్మాయితో పెళ్లి జరిగింది మెట్రిక్ పాసయ్యాక అతను దక్కన్ కళాశాలలో చేరాడు 1877లో అతడు గణిత శాస్త్రంలో రాష్ట్ర శాస్త్రంలో ప్రథమ శ్రేణిలో పొట్ట బదులు అయ్యాడు ఆ తరువాత తను తన చదువును కొనసాగించి ఎల్ఎల్బీ పట్టా కూడా పొందాడు భారత జాతీయ కాంగ్రెస్తో సంబంధాలు తిలక్ 1890లో కాంగ్రెస్లో సభ్యుడుగా చేరాడు కానీ త్వరలోనే ఆయనకు కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని అతను నమ్మాడు అప్పటివరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబర్ చివరి వారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని ప్రభుత్వ విధానాలను ఫ్రీ పిటిషన్ ప్రొటెస్ట్ చేయడానికి పరిమితమైన తిలక్ దాని గురించి మీరు సంవత్సరానికి ఒకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బేకబికలాడటం వల్ల ప్రయోజనం లేదు కానీ ఘాటు విమర్శలు చేశాడు అసలు కాంగ్రెస్ సంస్థ అడుక్కునే వాళ్ళ సంఘం బెగ్గర్స్ ఇన్స్టిట్యూషన్ అని అన్నాడు కాంగ్రెస్ సమావేశాలను త్రీ డే తమాషాగా అభివర్ణించాడు స్వరాజ్యం నా జన్మ హక్కు దాన్ని నేను పొంది తీరుతాను అని తీర్మానించారు 1907లో మహారాష్ట్రలోని సూరత్ లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోయింది మితవాదులు కాంగ్రెస్పై తమ పట్టును నిలబెట్టుకున్నారు అది వాదులుగా పిలువబడే తిలక్ అతన్ని మద్దతుదారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశంలో అంత ఒకటి అయ్యారు అదే సమావేశంలో కాంగ్రెస్కు ముస్లిం లీగ్ మధ్య లక్నో ఒప్పందం కుదిరింది విద్యా విధానం అతను పాశ్చాత విద్యా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు అది భారతీయ సంస్కృతిక వారసత్వాన్ని అగౌరవపరిచి ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్లను మంచి పౌరులుగా మార్చవచ్చని ఉద్దేశం ఆయనది ప్రతి భారతీయునికి భారతీయ సంస్కృతి గురించి భారత దేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన ఆశయం అందుకే అగర్ కర్ విష్ణు శాస్త్రి చిప్లింకర్ లతో కలిసి దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించాడు ఆ తర్వాత తాను నడిపిన పత్రికలు మరాఠా ఆంగ్ల పత్రిక కేసరి మరాఠీ పత్రిక లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశాడు బాల్యవివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించడం ఇతర కార్యక్రమాలు జాతీయ స్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్ని ఆయన వదిలిపెట్టలేదు మొట్టమొదటిసారిగా శివాజీ ఉత్సవాలను గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం మొదలుపెట్టాడు తన పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో ఆయనకు ఒకటిన్నరలు కారదారి శిక్ష పడింది విడుదల అయ్యాక అతను స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించాడు 1906 లో దేశద్రోహం నేరం కింద ఆయనకు ఆరు సంవత్సరాలు ప్రవాస శిక్ష విధించారు కారాగారంలో ఉన్నప్పుడే అతను గీత రహస్యం అనే




పుస్తకం రాశాడు హోమ్ రూల్ లీగ్ 1916 ఏప్రిల్ లో హోమ్ రూల్ లీగ్ ని స్థాపించి దాని లక్ష్యాలను వివరిస్తూ మద్య భారతదేశంలో గ్రామ గ్రామాన తిరిగాడు అనిబిసెంట్ అదే సంవత్సరం సెప్టెంబర్ లో మొదలుపెట్టి హోం రూల్ ఉద్యమాన్ని దేశభ్యాప్తం సామ్రాజ్యంలో భాగమైన భారతదేశంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి వీలుగా అన్ని పాలన అంశాల్లో భారతీయులకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడమే ప్రభుత్వ విధానమని బ్రిటిష్ ప్రభుత్వం తరఫున ప్రకటించాడు బాధ్యతాయుత ప్రభుత్వం అంటే ఎవరికి బాధ్యత వహించే ప్రభుత్వము అధిక ప్రాధ్యాతరం అంటే ఎంత ప్రార్ధనము అసలు అది ఎప్పుడు ఇస్తారో ఏది స్పష్టంగా లేదు కానీ బ్రిటిష్ ప్రభుత్వ నిజాయితీని నమ్మిన అనిబిసెంట్ ఆ ప్రకటనతో ఉద్యమాన్ని ఆపేసి ప్రభుత్వానికి తన మద్దతు ప్రకటించింది అలా ఇద్దరు నాయకులది చరకదారి కావడంతో హోమ్రూల్ ఉద్యమం చల్లబడిపోయింది కానీ ప్రజల్లో తిలక్ రగిలించిన స్ఫూర్తి మాత్రం కొనసాగుతుంది అందుకే 1920లో ఆగస్టు ఒకటవ తేదీ తిలక్ చనిపోయినప్పుడు జాతీయోద్యమం చుక్కాని లేని నావ అవుతుందని చాలామంది భయపడ్డారు ఈరోజు బాలగంగాధర్ తిలక్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు కర్నాటి

## దుబ్బాక 14వ వార్డులో బస్తీ దవాఖానపై వినతి



**దుబ్బాక, మహాన్ న్యూస్, జులై 23:** దుబ్బాక మున్సిపాలిటీ 14వ వార్డులో నిర్మాణం పూర్తయిన బస్తీ దవాఖానను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని 14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ లు కలిసి వినతిపత్రం అందజేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా భవనం శిథిలావస్థకు చేరిందని, చుట్టూ మురుగునీరు చేరడంతో కూలిపోయే ప్రమాదం కూడా ఉందని వారు తెలిపారు. ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ బస్తీ దవాఖానను తక్షణమే ప్రారంభించి వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేంద్రం ప్రారంభమైతే స్థానికులకు ఎంతో ఉపయోగమని, ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గుతాయని వారు పేర్కొన్నారు.

## కర్నాటి మనోహర్ ని కలిసిన చిమ్మని మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని కర్నాటి కళా కాంప్లెక్స్ లో కర్నాటి మనోహర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన చిమ్మని మనోహర్ గారు చిమ్మని మనోహర్ గారు వరంగల్ లో జన్మించిన మా పద్మశాలి ముద్దుబిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ మరియు వరంగల్ లో చిమ్మని చంద్రశేఖర్ చిమ్మని విజయలక్ష్మి గార్లకు జన్మించిన ముద్దుబిడ్డ చిమ్మని మనోహర్ వీరు అంచలంచలుగా ఎదుగుతూ వరంగల్ నుండి ఉస్మానియా యూనివర్సిటీ నుండి తెలుగు సాహిత్యంలోనూ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ లోనూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు పీజీ స్థాయిలో రెండు గోల్డ్ మెడల్ సాధించారు జర్నలిజం అడ్వర్టైజింగ్ అండ్ మేనేజ్మెంట్ సబ్జెక్టులో పీజీ డిప్లమా చేశారు రష్యన్ భాషలో మూడేళ్లు అడ్వాన్స్ డిప్లమా చేశాడు మనోహర్ చిమ్మని పేరుతోనూ వివిధ కలం పేరుతోను వీరు రాసిన వ్యాసాలు ఫీచర్లు కథలు సీరియల్స్ మొదలైనవి దాదాపు అన్ని ప్రధాన పత్రికల్లో అచ్చు అయ్యాయి రేడియోలో కూడా ప్రచారం అయ్యాయి రష్యన్ నుంచి నేరుగా తెలుగులోకి అనువదించిన వీరి అనువాద కథలు కూడా పలు పత్రికల్లో ప్రచురితమయ్యాయి మనోహర్ చిమ్మని రాసిన ఆధునిక జర్నలిజం పుస్తకం కాకతీయ యూనివర్సిటీలో పీజీ స్థాయిలో రికమండేడ్ బుక్స్ లిస్టులో ఉంది వీరు రాసిన సినిమా స్క్రిప్ట్ రచన శిల్పం పుస్తకం సినిమా రంగంలో ఉత్తమ పుస్తకముగా నంది అవార్డు గెలుచుకుంది గతంలో హెచ్ఎంటి నవోదయ విద్యాలయ ఆల్ ఇండియా రేడియో వంటి మూడు కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో వివిధ హోదాల్లో సుమారు 15 ఏళ్ల పాటు పనిచేశారు మనోహర్ చిమ్మని ప్రస్తుతం స్వర్ణసుధ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మేనేజింగ్ డైరెక్టర్ గా పని చేస్తూ ఫ్రీ లాండ్స్ రైటర్గా ఫిలిం డైరెక్టర్గా కొనసాగుతున్నాడు దర్శక రచయితగా మనోహర్ చిన్మయి ఇప్పటివరకు నాలుగు సినిమాలు చేశాడు ఫ్రీ లాండ్స్ రైటింగ్ యాడ్ ఫిలిం మేకింగ్ మ్యూజిక్ వీడియో మేకింగ్ బ్లాగింగ్ సోషల్ మీడియా ప్రమోషన్ ఇతర ఆసక్తులు వీరు ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కర్నాటి కాంప్లెక్స్ లో కర్నాటి మనోహర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి యొక్క ఆశీర్వాదాలు పొంది శాలువాతో సత్కరించిన కర్నాటి మనోహర్ మరియు కర్నాటి మనోహర్ గారితో పాటు వారి యొక్క ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది మరి నా పద్మశాలి ముద్దుబిడ్డ నా నేత బిడ్డ నా చేనేత బిడ్డ అంచలంచలుగా ఎదుగుతూ ప్రస్తుతం సినిమా డైరెక్టర్గా కొనసాగుతున్న మనోహర్ చిన్మయి గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు ఆశీర్వాదాలు తెలుపుతూ నిన్ను అభిమానించే మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు బి సి ఐ ఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు కర్నాటి, ఈ యొక్క కార్యక్రమంలో, యువ నాయకుడు కర్నాటి చంద్రకాంత్, బేతి విజయేంద్ర, సతీష్ వాసాల, పాల్గొనడం జరిగింది

## జూలై 24న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్

వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేదీ, 23/7/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్, పి.డి.ఎస్.యు (గ్రూణాఖ) అధ్యక్షుడు సింగరి వెంకటేష్ మాట్లాడుతూ, దేశంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతోందని వారు విమర్శించారు. ప్రధాన డిమాండ్లు: ఢిల్లీ దాడులపై విచారణ: ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడుల పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఘటనలపై పారదర్శకమైన విచారణ జరిపించి దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి రాజీనామా: దేశవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న క్వశ్చన్ పేపర్ లీకేజీలు, విద్యాశాఖ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలన్నారు. చీూా రద్దు: విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా)ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎదీూా బిల్లు ఉపసంహరణ: విద్యారంగాన్ని ప్రైవేటీకరించేందుకు మరియు విద్యార్థుల హక్కులను కాలరాసేలా ఉన్న ఎదీూా బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం జూలై 24న చేపట్టబోయే కళాశాలల బంద్ను జయప్రదం చేయాలని, విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా బంద్కు సహకరించి స్వచ్ఛందంగా కళాశాలలను మూసివేయాలని విద్యార్థి నాయకులు కోరారు.

మహాన్ న్యూస్

# చంద్రశేఖర్ ఆజాద్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు చంద్రశేఖర్ ఆజాద్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం చంద్రశేఖర్ సీతారాం తివారి చంద్రశేఖర్ ఆజాద్ గారి జననము 23 జూలై 1906 రోజున వీడి యొక్క జన్మదినము మరణము 27 ఫిబ్రవరి 1931 భారతీయ ఉద్యమకారుడు భగత్ సింగ్ రాజ్ గురుదేవ్ పండిట్రాం ప్రసాద్ బిస్మిల్ ఠాకూర్ రోషన్ సింగ్ ప్రేమ్ కిషన్ కన్నా అశ్వా కుల్లా ఖాన్ ల సహచరుడు దేశం గర్వించదగ్గ ఉద్యమకారులు ఒకరు జన్మస్థలము బాదక ఉన్నావు జిల్లా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో అలహాబాద్ ఉత్తరప్రదేశ్ భారతదేశం ఉద్యమం భారత జాతీయ ఉద్యమం ప్రధాన సంస్థలు జవాన్ భారత్ సభ కీర్తి కిసాన్ పార్టీ హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ బాల్యం మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో పండిట్ సీతారాం తివారికి ఆగారాన్ని దేవికి చంద్రశేఖర్ ఆజా జన్మించాడు తమ కొడుకును సంస్కృతంలో పెద్ద పండితుని చేయడానికి కాశీలో చదివించాలని పట్టుదల ఉండేది కానీ ఆ పిల్లవాడికి చదువు పూర్తిగా ఇవ్వలేదు చదువుకోవడానికి తల్లితండ్రులు చేసిన ఒత్తడిని భరించలేక తన పదమూడవ ఏట ఇల్లు వదిలి ముంబై పారిపోయాడు బొంబాయిలో ఒక మురికి వాడలో నివసించాడు బ్రతకడానికి కూలి పని చేశాడు అనేక కష్టాలు పడ్డాడు అయినా ఇంటికి వెళ్లాలని పెంచలేదు ఇంతటి కష్టాలకన్నా సంస్కృతం చదవడమే మేలనిపించి రెండేళ్ల ఆ మురికివాడ లో నికృష్టమైన జీవనం తర్వాత 1921లో వారణాసికి వెళ్లిపోయి అక్కడ సంస్కృత పాఠశాలలో చేరిపోయాడు అదే సమయంలో భారత స్వాతంత్రం కొరకు మహాత్మా గాంధీ చేస్తున్న సహాయ నిరాకరణ ఉద్యమంతో దేశం యావత్తు అట్టుడిగినట్టున్నది అప్పుడే చంద్రశేఖర్ తాను కూడా భారత స్వాతంత్రం కొరకు ఏదో ఒకటి చేయాలని నిర్ణయించుకున్నాడు అప్పుడు అతని వయసు 15 సంవత్సరాలు మాత్రమే ఉత్సాహంగా తను చదువుతున్న సాంస్కృతిక పాఠశాల నుండి ధర్నా చేశారు పోలీసులు వచ్చి పట్టుకెళ్ళి న్యాయస్థానంలో నిలబెట్టారు న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు చంద్రశేఖర్ తలతిక్క సమాధానం చెప్పాడు మీ పేరేంటి అని అడిగితే ఆజాద్ అని తండ్రి పేరు అడిగితే స్వాతంత్రం అని మీ ఇల్లు ఎక్కడ అని అడిగితే జైలు అని తలతిక్క సమాధానం చెప్పాడు న్యాయమూర్తి అతనికి 15 రోజులు జైలు శిక్ష విధించారు ఇతని తలతిక్క సమాధానాలకు న్యాయమూర్తి ఏమనుకున్నాడో ఏమో గాని తాను విధించిన 15 రోజుల జైలు శిక్షణ రద్దుచేసి 15 కొరడా దెబ్బలను శిక్షగా విధించాడు అతని ఒంటిమీద పడిన ప్రతి కోరడ దెబ్బ అతనికి తాను చేయవలసిన పనికి కర్తవ్య బోధన చేసింది ఆ విధంగా చంద్రశేఖర్ చంద్రశేఖర్ ఆజాద్ అయ్యాడు విప్లవ ఉద్యమాలు తన స్నేహితుడైన రామ్ ప్రసాద్ బిస్మిల్ మాటలతో ఆజాద్లో విప్లవ బీజాలు బలంగా నాటుకున్నాయి మిత్రుడైన బిస్మిల్ అశ్వా కుల్లా ఖాన్ రోషన్ సింగులు ప్రభుత్వ ధనాన్ని దోచుకోవడానికి కుట్ర పన్నుతున్నారని తెలిసి అందులో భాగస్వామి అయ్యాడు 1925 ఆగస్టు 9వ తేదీన ఈ విప్లవకారులంతా కలిసి కకోరి అనే ఊరు వద్ద ప్రభుత్వ ధనం ఉన్న రైలును ఆపి దోపిడీ చేశారు కొంత కాలానికి ఆ విప్లవకారులంతా పోలీసుల చేతికి చిక్కారు. ఒక్క చంద్రశేఖర్ ఆజా తప్ప చంద్రశేఖర్ అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయాడు రహస్య జీవనంలో భాగంగా ఆజాద్ ఉత్తర్ ప్రదేశ్ లోని ఓర్చా అరణ్యంలో సతార్ నది ఒడ్డున ఉన్న ఆంజనేయ స్వామి వారి ఆలయం ప్రక్కన ఒక కుటీరం నిర్మించుకొని మణిశంకర్ బ్రహ్మచారి అని సాధువుగా మారాడు ఆ తరువాత ప్రభుత్వంపై తాము చేసిన అన్ని కుట్రలకు ప్రణాళికలకు ఆ కుటీరమే ఇస్తావురా అయింది కానీ రైలు దోపిడీ కేసులో పోలీసులు చంద్రశేఖర్ కొరకు గాలిస్తూనే ఉన్నారు చంద్రశేఖర్ ఆజాద్ 1928 సెప్టెంబర్ లో భగత్ సింగ్ మొదలగువారితో కలిసి హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థను స్థాపించారు వీరందరూ కలిసి లాలాజపతిరాయ్ మరణానికి కారకుడైన స్కాట్ అనే బ్రిటిష్ పోలీస్ అధికారిని చంపాలనుకున్నారు ఆ కుట్రలో భాగంగా పొరపాటున తాము గురిపెట్టిన వ్యక్తి స్కాట్ అనుకొని సాండర్స్ అని పోలీసులు కాల్చారు కాల్పుల తర్వాత పారిపోతున్న భగత్ సింగ్ రాజ్ గురు లను క్షణం సింగ్ అనే పోలీసు వారిని వెంబడించి పట్టుకో గలిగాడు ఆ ముగ్గురు వెలుగులాడుతున్న సమయంలో చంద్రశేఖర్ ఆజాద్ కు తమ మిత్రులను కాపాడుకోవడానికి జనం సింగ్ ను కాల్చక తప్పలేదు తమ రహస్య జీవనంలో భాగంగా ఝాన్సీ పట్టణంలో సహ విప్లవకారులతో కలిసి ఒక ఇంట్లో ఉన్నారు ఈ విషయం పోలీసులకు తెలిసి ఝాన్సీ పట్టణం అంతయు గాలిస్తున్నారు అలా నగరానంత గాలించి చివరకు ఆజాద్ ఒక గదిలో ఉంటాడన్న పూర్తి నమ్మకంతో ఆ గది చుట్టూ పోలీసులను ఊహించి ఒక ఉదుటున తలుపులు బద్దలు కొట్టి లోనికి ప్రవేశించారు కానీ ఖాళీగా ఉన్న ఆ గది వారిని వెక్కిరించింది ఇది జరిగింది 1929 మే రెండవ తారీఖున పార్లమెంట్ పై దాడి కేసు ఈలోపు భగత్ సింగ్ రాజ్గురు సుక్కు దేవుళ్ళు పార్లమెంట్ పై దాడి చేయడమే వారిని పోలీసులు పట్టుకోవడం న్యాయస్థానంలో వారి ఉరిశిక్ష పడడం జరిగిపోయింది ఈ సంఘటనతో ఆజాద్ ఎంతో కలత చెందాడు వారిని విడిపించడానికి ఎంతైనా తెగించాలనుకున్నాడు ఎన్నో ప్రయత్నాలు చేశాడు అందులో భాగంగా 1931 ఫిబ్రవరి 27వ తేదీన తెల్లవారుజామున జవహర్లాల్ నెహ్రుని కలిసి విప్లవ వీరులైన భగత్ సింగ్ రాజ్ గురువులను విడిపించేందుకు సహకరించాలని వేడుకున్నాడు ఆజాద్ కానీ నెహ్రూ ఆజాద్ కు ఏ సమాధానం చెప్పలేదు దాంతో కలత చెందిన ఆజాద్ అలహాబాద్ వచ్చి ఆల్ఫ్రెడ్ పార్కులో తమ ఇతర విప్లవ మిత్రులతో భగత్ సింగ్ తదితరులు ఎలా విడిపించుకోవాలో చర్చలు జరుపుతున్నాడు ఆ చర్చల్లో పాల్గొన్న వారిలో రహస్య పోలీసులు ఉన్నారని అనుమానం వచ్చింది ఆజాద్ కి వెంటనే తన రివాల్వర్ కి పని చెప్పాడు ముగ్గురు పోలీసులు అతని తూటాలకు బలైపోయారు ఇంతలో మరికొందరు పోలీసులు అక్కడికి చేరుకున్నారు వారు ఆజాద్ని వెంబడిస్తూనే ఉన్నారు ఆజాద్ వారిని తన రివాల్వర్తో నిలవరిస్తూనే ఉన్నాడు తన తుపాకీలో ఇంకో తూటా మాత్రమే మిగిలి ఉంది అది మరొక ప్రాణం మాత్రమే తీయగలరు ఆ తర్వాత తాను పట్టుకోవడం ఖాయమని తెలిసిపోయింది అంతే మరొక క్షణం ఆలోచించలేదు ఆజాద్ పోలీసులు వైపు గురిపెట్టబడిన తన తుపాకీ తన వైపు మళ్ళింది అంతా 25 ఏళ్ల యువకుడు చంద్రశేఖర్ ఆజాద్ అమరుడయ్యాడు ఇది జరిగిన రోజుకి సరిగ్గా 25 రోజుల తర్వాత భగత్ సింగ్ ను ఉరి తీశారు చంద్రశేఖర్ సీతారాం తివారి చంద్రశేఖర్ ఆజాద్ 1906 జూలై 23న బాత్ కారా ఉన్నావో జిల్లా ఉత్తరప్రదేశ్లో జన్మించినాడు ఈయన భారతీయ ఉద్యమకారుడు స్వాతంత్ర సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ భగత్ సింగ్ రాజ్గురు సుక్కు దేవ్ పండిట్రామ్ ప్రసాద్ బిస్మిల్ ఠాకూర్ రోషన్ సింగ్ ప్రేమ్ కిషన్ కన్న అశ్వాకుల్లా ఖాన్ సహాయకుడు దేశం గర్వించదగ్గ ఉద్యమకారులు ఒకడు చంద్రశేఖర్ ఆజాద్ కషాహీద్ భగత్ సింగ్కు ముఖ్య అనుచరుడిగా హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికం అసోసియేషన్ నిర్మాతగా శత్రువు చేత చిక్కక తనను తాను ఆత్మహతి చేసుకున్న అమరవీరునిగా భారత




ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడైన కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ ను మరొకమారు గుర్తుచేసుకొని అతను ఆశయాల సాధనలో భాగమవుదాం సీతారాం తివారి జగరాణి దీవెన 5 సంతానంగా జన్మించిన చంద్రశేఖర్ ఆజాద్ పేదరికంలో పుట్టినప్పటికీ విద్యార్థి దశ నుంచి ధైర్య సాహసాలు చూపేవారు ప్రజల నుంచి మహాత్మా గాంధీ వరకు నీరాజనాలు అందుకుంటున్న రోజులవి 1921లో గాంధీ విదేశీ వస్తు బహిష్కరణకు పిలుపునిచ్చిన విషయం తెలిసింది చంద్రశేఖర్ కూడా జనంతో కలిసి వందేమాతరం విప్లవ విప్లవం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తుంటే పోలీసులు కొట్టారు ఈదు సహించలేక రాయిని గురి చూసి పోలీసులను కొట్టి అదృశ్యమయ్యాడు బ్రిటిష్ దురాక్రమణాలకు వ్యతిరేకంగా 1857 లో స్వాతంత్ర సమరజాలలు ఎగిసి పడినాయి భారతదేశానికి 1947లో స్వాతంత్రం సిద్ధించే వరకు గడచిన 90 సంవత్సరములలో దేశ స్వాతంత్రం కోసం అనేక ఉద్యమాలు సాగాయి పంజాబ్లో రామసింగ్ కూక నాందారి ఉద్యమం మహారాష్ట్రలో వాయుదేవ బల్వంత్ ఫడ్కే చపేకర్ సోదరులు భగత్ సింగ్ అశ్వాసుల్లా ఖాన్ రాజ్ గురు రాంప్రసాద్ బిస్మిల్ భగవతి చరణ్ అల్లూరి సీతారామరాజు కొమరం భీమ్ చంద్రశేఖర్ ఆజాద్ ఇంకా అనేకమంది వీరుల బలిదానాలు కొనసాగాయి 1906 జూలై 23న మధ్యప్రదేశ్లోని భావరా గ్రామంలో జగనని దేవి సీతారాం తివారీల కడుపున పంటగా చంద్రశేఖర్ తివారి జన్మించినాడు అతని చంద్రశేఖర్ ఆజాద్ 24 ఏళ్లప్రాయంలో స్వాతంత్ర సమర యజ్ఞంలో ఆహుతి వరకు అనితర సాధ్యమైన ధైర్య సాహసతో పోరాటం సాగించి చిరస్మరణీయుడైన ఆజాద్ 15 ఏళ్లు కూడా నిండని అతిపిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం సర్వం సమర్పణకు సిద్ధమైనాడు చంద్రశేఖర్ ఆజాద్ ఈరోజు ఆజాద్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు కర్నాటి

# రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకుల అరెస్టులు, విద్యార్థులపై లాఠీచార్జ్‌కు నిరసనగా కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ధర్నా

### ధర్నా లో పాల్గొన్న కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 23:** కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచివేసే విధంగా వ్యవహరిస్తూ, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతలను అరెస్టు చేయడాన్ని, విద్యార్థులపై అమానుషంగా లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ ఈ రోజు కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో, మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తల సమక్షంలో కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన చీజుజు పేపర్ లీక్ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, వారికి మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి ఈ క్రింది డిమాండ్లు చేసింది: కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి. చీజుజు పేపర్ లీక్ ఘటనపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి. విద్యార్థులపై లాఠీచార్జ్‌కు ఆదేశించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తును రక్షించేలా పారదర్శకమైన పరీక్షా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, విద్యార్థుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తన





పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# లక్ష్మీ సెహగల్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్**



**మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు లక్ష్మీ సహకాల్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం లక్ష్మీ సెహగల్ ఉచ్చారణ స్వామినాథన్ పూర్వపు పేరు వీరి యొక్క జననము 24 అక్టోబర్ 1914 రోజున మరణము 23 జూలై 2012 ఒక భారతీయ రాజకీయ వేత్త మరియు కార్యకర్త ఆమె భారత స్వాతంత్ర ఉద్యమంలో ఇండియన్ నేషనల్ ఆర్మీలో అధికారిని ఆజాద్ హింద్ ప్రభుత్వంలో మహిళ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ఐ ఎన్ ఏ యొక్క రాణి ఝాన్సీ రెజిమెంట్లో ఆమె పాల్గొనందుకు కెప్టెన్ లక్ష్మీ అని పిలుస్తారు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్ లిస్ట్లో ఒక ప్రముఖ సభ్యురాలిగా ఆల్ ఇండియా డెమొక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు భారత దేశపు రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణం సెగలకు ప్రధానం చేశారు 2002లో భారత రాష్ట్రపతి ఎన్నికలలో ఏపీజే అబ్దుల్ కలాం వ్యతిరేకంగా రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ చేయబడ్డారు వృత్తిరీత్యా వైద్యురాలైన ఆమె 2012లో కాన్పూర్ లో మరణించే వరకు వైద్య వృత్తిని కొనసాగించారు పుట్టింది లక్ష్మీ స్వామినాథన్ 24 అక్టోబర్ 1914 అనక్కర పొన్నాని తాలూకా మలబార్ జిల్లా బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 23 జూలై 2012 వయస్సు 97 సంవత్సరములు మరణస్థలం కాన్పూర్ ఉత్తరప్రదేశ్ భారత దేశంలో ఆల్మామీటర్ క్వీన్ మేరీస్ కళాశాల చెన్నై మద్రాస్ మెడికల్ కాలేజ్ ప్రసిద్ధి చెందింది భారత జాతీయ సైన్యంలో రాణి ఝాన్సీ రెజిమెంట్ ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యురాలు రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ జీవిత భాగస్వామి పికేఎన్ రావు 1940 కి ముందు ప్రేమ్ కుమార్ సెహగల్ వివాహం 1947 మరణం 1992 సంతానం ఇద్దరూ సుభాషిని అలీతో సహా తల్లి అమ్ము స్వామినాథన్ కుటుంబం స్వామినాథన్ కుటుంబం అవార్డులు పద్మ విభూషణ్ 1998 బాల్యం లక్ష్మీ స్వామినాథన్ 1914 అక్టోబర్ 24న జన్మించినారు ఆమె తండ్రి ఎన్ స్వామినాథన్ మద్రాస్ హైకోర్టులో క్రిమినల్ లా ప్రాక్టీచేసిన న్యాయవాది మరియు తల్లి ఏవి అమ్ముకుట్టి అమ్ము స్వామినాథన్ గా ప్రసిద్ధురాలు బ్రిటిష్ ఇండియాలోని మలబార్ జిల్లా పొన్నాని తాలూకా అనక్కరకు చెందిన పిలువబడే ఒక ఉన్నత న్యాయ కుటుంబానికి చెందిన సంఘ కార్యకర్త మరియు స్వాతంత్ర సమరయోధురాలు ఆమె మృగాళిని సారాభాయ్ యొక్క అక్క మరియు గోవింద్ స్వామినాథన్ యొక్క చెల్లెలు చిన్నతనంలో స్వదేశీ ఉద్యమంలో భాగంగా విదేశీ వస్తువుల దిగుమతికి నిరసనగా లక్ష్మీ తన తల్లితో కలిసి వారి బట్టలను చితిలో కాల్చింది తరువాత మద్రాస్ లోని గిల్క్రిస్ట్ గార్డెన్స్ లోని స్వామి ఇంట్లో నంబియార్ తలజాచుకుంటున్నప్పుడు కమ్యూనిస్టు పార్టీలో చేరిన మొదటి భారతీయ మహిళ అయినా సుహాన్ శని నంబియార్ తో లక్ష్మికి పరిచయం ఏర్పడింది మరియు ఆమె చే లక్ష్మీ బాగా ప్రభావితమైంది లక్ష్మీ చెన్నయ్ లోని క్వీన్ మేరీ కళాశాలలో చదువుకున్నారు మరియు తరువాత వైద్య విద్యను అభ్యసించాలని నిర్ణయించుకొని 1938లో మద్రాస్ మెడికల్ కాలేజీ నుండి ఎంబిబిఎస్ డిగ్రీని పొందారు ఒక సంవత్సరం తర్వాత ఆమె గైనకాలజీ మరియు ప్రసూతి శాస్త్రంలో డిప్లమా పొందారు ఆమె చెన్నైలోని ట్రిప్లికేన్ లో ఉన్న ప్రభుత్వ కస్తూర్బా గాంధీ ఆసుపత్రిలో డాక్టర్ గా పనిచేశారు కాలేజీలో ఆమె అందంగా ఉండేదని ప్రతిభావంతురాలైన గాయని అని వర్ణించబడింది జూన్ 1940లో టాటా ఎయిర్ లైన్స్ పైలట్ పికేఎన్ రావుతో ఆమె వివాహం విఫలమైన తరువాత సింగపూర్ బయలుదేరింది రావు మరియు లక్ష్మీ కేవలం ఆరు నెలలు మాత్రమే కలిసి ఉన్నారు ఆ తరువాత ఆమె మెడికల్ కాలేజీలో తన సీనియర్ అయిన కే అని పిలువబడే వ్యక్తితో ప్రేమలో పడింది ఆమెకేతో కలిసి సింగపూర్ కు వెళ్లి రోగులకు చికిత్స చేయడానికి ఇద్దరు కలిసి ఒక ప్రైవేట్ ప్రాక్టీస్ను ఏర్పాటు చేశారు సింగపూర్ లో ఉన్నప్పుడు ఆమె సుభాష్ చంద్రబోస్ యొక్క ఇండియన్ నేషనల్ ఆర్మీలోని కొంతమంది సభ్యులను కలుసుకుంది సామాజిక పని బంగ్లాదేశ్ విమోచన యుద్ధ సమయంలో అప్పటి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతు బసు వైద్యుల కోసం పిలుపునిచ్చిన తర్వాత బంగ్లాదేశ్ నుండి భారతదేశం లోకి ప్రవహించిన శరణార్థుల కోసం సెగల్ కలకత్తాలో సహాయక శిబిరాలను మరియు వైద్య సహాయాన్ని నిర్వహించారు ఆ తర్వాత ఆమె పీపుల్స్ రిలీఫ్ కమిటీలో చేరి వైద్య బృందంతో కలిసి భారత్ బంగ్లాదేశ్ సరిహద్దుకు వెళ్లారు డిసెంబర్ 84లో గ్యాస్ దుర్ఘటన తర్వాత ఆమె భూపాల్ కు వైద్య బృందానికి నాయకత్వం వహించారు 1984 సిక్కు వ్యతిరేక అల్లరి తర్వాత కాన్పూర్లో శాంతిని పునరుద్ధరించడానికి కృషి చేశారు మరియు 1996లో బెంగుళూరులో మిస్ వరల్డ్ పోటీకి వ్యతిరేకంగా జరిగిన ప్రచారంలో పాల్గొన్నందుకు అరెస్టు చేయబడ్డారు ఆమె 2006లో 92 సంవత్సరాల వయసులో కూడా కాన్పూర్ లోని తన క్లినిక్ లో క్రమం తప్పకుండా రోగులను చూస్తూనే ఉన్నారు రాజకీయ జీవితం 1972లో లక్ష్మీ తన కుమార్తె సుభాషిణి అలీని అనుసరించి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్ లిస్ట్ సిపిఐఎం లో చేరారు ఆమె 1981లో ఆల్ ఇండియా డెమొక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు మరియు దాని అనేక కార్యకర్తలు మరియు ప్రచారాలకు నాయకత్వం వహించారు ఆమె కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్ లిస్ట్ కేంద్ర కమిటీలు సభ్యురాలు కూడా 2002 భారత రాష్ట్రపతి ఎన్నికల్లో 4 వామపక్ష పార్టీలు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్ లిస్ట్ రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ మరియు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సెగలను రాష్ట్రపతి ఎన్నికలకు అభ్యర్థిగా నామినేట్ చేశారు ఆమె ఏపీజే అబ్దుల్ కలాం ఏకైక ప్రత్యర్థి ఆయన విజయం సాధించాడు తద్వారా ఆమె భారత దేశంలో మొదటి మహిళా రాష్ట్రపతి అభ్యర్థి అయ్యారు వ్యక్తిగత జీవితం లక్ష్మీ 1948 మార్చ్ లో లాహోర్లో ప్రేమ్ కుమార్ సెహగలను వివాహం చేసుకోండి వారి వివాహం తర్వాత వారు కాన్పూర్లో స్థిరపడ్డారు అక్కడ ఆమె తన వైద్య వృత్తిని కొనసాగించింది మరియు భారతదేశ విభజన తరువాత పెద్ద సంఖ్యలో వస్తున్న శరణార్థులకు సహాయం చేసింది ప్రేమ్ ఒక వస్త్ర కర్మాగారంలో ఉద్యోగం తీసుకున్నాడు అతడు 992లో మరణించారు వారికి సుభాషిని అలీ మరియు హనీషా పూరి అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు సుభాషిని ఒక ప్రముఖ కమ్యూనిస్టు రాజకీయ నాయకురాలు మరియు మరియు కార్మిక కార్యకర్త అలీ ప్రకారం లక్ష్మీ నాస్తికురాలు షాద్ అలీ ఆమె మనవడు లక్ష్మి ఏ రెవల్యూషన్ లైఫ్ పొలిటికల్ యాక్టివిటీస్ అని ఆత్మకథలు ప్రచురించారు మరణం 19 జూలై 2012 సాగర్ గుండెపోటుకు గురై 23 జూలై 2012న ఉదయం పదకొండు గంటల 20 నిమిషాలకు కాన్పూర్లో 97 సంవత్సరాల వయసులో మరణించినారు ఆమె శరీరాన్ని వైద్య పరిశోధన కోసం గణేష్ శంకర్ విద్యార్థి మెమోరియల్ మెడికల్ కాలేజీకి దానం చేసినారు ఈరోజు లక్ష్మీ సేహగల్ గారి వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు కర్నాటి

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551